మా భూమి మా హక్కు

(మొదటిపేజీ తరువాయి)

ముమ్మరంగా సాగుతున్న పనులు..

ఒకవైపు హెచ్‌సీయూ భూములను వేలం వేయవద్దంటూ వేలాది మంది విద్యార్థులు ఆందోళన చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం మాత్రం భారీ బందోబస్తు మధ్య వందలాది జేసీబీలతో అడవులను తొలగిస్తూ, వన్య ప్రాణుల నివాసాలను తుడిచేస్తూ వేగంగా పనులను కొనసాగిస్తున్నారు.

వన్యప్రాణుల మృత్యువాత..

యూనివర్సిటీలోని భూములు చదును చేస్తుండడంతో వన్యప్రాణులు మృత్యువాత పడుతున్నారు. జేసీబీలతో పనులు చేస్తుండగా జింక మృతి చెందిందని విద్యార్థులు తెలిపారు. ప్రస్తుతం ఆ ఫొటోలు వైరల్‌గా మారుతున్నాయి. పచ్చని అడవి, జీవ వైవిధ్యం దెబ్బతింటుంటే తెలంగాణ సమాజం నుంచి ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. జంతు ప్రేమికులు, పర్యావరణవేత్తలు, రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ తీరును ఎండగడుతున్నారు.

ఓయూలో భారీ ర్యాలీ..

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షుడు మూర్తి, ఓయూ అధ్యక్షుడు ఉదయ్, కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ, బీఆర్ఎస్ నాయకురాలు డాక్టర్ సత్యవతి తదితరులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణమే ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ నేతలు సంపద సృష్టించి పాలన సాగిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక.. ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టడం దుర్మార్గమన్నారు. గుంట భూమి కూడా అమ్మబోమని చెప్పిన గుంపు మేస్త్రీ ఇప్పుడు ఏకంగా నగర జీవవైవిధ్యానికి ఆయువుపట్టుగా ఉన్న 400 ఎకరాల భూమి కబళించాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. విద్యాలయాలే దేవాలయాలుగా భావించే తరుణంలో అలాంటి వర్సిటీ భూములు, భావితరాలకు అందించే సంపదను ఇలా అమ్మేస్తూ పోతే రేపటి తరానికి ఏమందిస్తారని ప్రశ్నించారు.ఆ 400 ఎకరాలలో వన్య ప్రాణులు జీవిస్తున్నాయి అని, ఒకసారి ఆలోచించండని ప్రతిపక్షాలు, విద్యార్థులు కోరితే ఈ అహంకారపు ముఖ్యమంత్రి గుంట నక్కలు ఉన్నాయంటూ వెకిలి నవ్వులు, వెకిలి మాటలు మాట్లాడటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మొదలు ప్రజామోదయోగ్యమైన పనులు ఇప్పటి వరకు ఒక్కటి కూడా చేయలేదని దుయ్యబట్టారు. ఇన్ని రోజులు మూసీ ప్రక్షాళన, హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొట్టారని, ఇప్పుడు నోరులేని వన్యప్రాణుల నీడను చిదిమేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన చేతకాని సీఎం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న కేరళ, గుజరాత్ రాష్ట్రాల్లో పర్యావరణం అంటూ గొంతు చించుకుంటున్న రాహుల్ తెలంగాణ విషయంలో స్పందించాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. విశ్వవిద్యాలయాల్లోకి పోలీసులను పంపి విద్యార్థులను భయభ్రాంతులకుగురి చేయడం తగదన్నారు. వివిధ విద్యార్థి సంఘాలనాయకులు లక్ష్మణ్, విజయ్ నవీన్, కిరణ్ గౌడ్, సుమంత్, దశరథ్, నాగేందర్, జంగయ్య, శ్రీమాన్, రమేష్ గౌడ్, శీను నాయక్, నరేష్ క్రాంతి, సత్య పాల్గొన్నారు.

బిగ్‌బాస్ సీజన్-9లో అవకాశం కల్పించాలి

అన్నపూర్ణ స్టూడియో వద్ద బైఠాయించిన వ్యక్తి

బంజారాహిల్స్, ఏప్రిల్1: బిగ్‌బాస్ సీజన్-9లో తనకు అవకాశం కల్పించాలంటూ జూబ్లీహిల్స్ రోడ్ నెం 5లోని అన్నపూర్ణ స్టూడియో ఎదురుగా దీక్షకు దిగాడు. వివరాల్లోకి వెళ్తే.. మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన రామాచారి(28) అనే యువకుడు సినిమాల్లో జూనియర్ ఆర్టిస్ట్‌గా పనిచేస్తుంటాడు. తనకు బిగ్‌బాస్ -9లో అవకాశం కల్పించాలంటూ మంగళవారం ఉదయం అన్నపూర్ణ స్టూడియో వద్ద బైఠాయించాడు. దీంతో స్టూడియో నిర్వాహకులు సమాచారం అందించడంతో జూబ్లీహిల్స్ పోలీసులు అక్కడకు చేరుకుని రామాచారిని అదుపులోకి తీసుకుని పీఎస్‌కు తరలించారు.

ప్రేమ విఫలమై.. యువకుడి ఆత్మహత్య

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 1: జీవితంలో అనుకున్నది సాధించలేకపోయాను, ప్రేమలో విఫలమైయ్యాను..నా చావుకు ఎవరు బాధ్యులు కాదంటూ.. సూసైడ్ నోట్ రాసి ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్టేషన్ ఎస్ఐ రూప తెలిపిన వివరాల ప్రకారం... సిద్దిపేట పట్టణం ప్రశాంత్ నగర్ కాలనీకి చెందిన ఉప్పరపల్లి మహేందర్ (25) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. కేపీహెచ్‌బీ కాలనీ అడ్డగుట్టలో ప్రైవేట్ హాస్టల్లో ఉంటున్నాడు. ఉద్యోగానికి రాజీనామా చేసి పండుగకు ఊరెళ్లకుండా అక్కడే ఉండిపోయాడు. సోమవారం హాస్టల్ గది నుంచి బయటికి రాకుండా తలుపులు వేసుకోవడంతో అనుమానం వచ్చిన హాస్టల్ నిర్వాహకులు పరిశీలించగా మహేందర్ ఫ్యాన్ కు ఉరేసుకొని కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకోగా అక్కడ సూసైడ్ నోట్ లభించింది. ఆదివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించిన పోలీసులు మృతదేహాన్ని గాంధీ వైద్యశాలకు తరలించారు.

ఎయిర్‌పోర్టులో జాబులిప్పిస్తామని..

ఎండీ మల్లేష్

అలివేలు

బడంగ్ పేట్, ఏప్రిల్ 1: ఎయిర్ పోర్ట్ లో హౌస్ కీపింగ్, సూపర్ వైజర్, సీహెచ్ఎంసీలో ఉద్యోగాలంటూ ఘరానా మోసానికి ఓ ముఠా పాల్పడింది. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ లెనిన్ నగర్ లో మీటింగ్ ఏర్పాటు చేసి మా వద్ద జాబ్స్ ఉన్నాయని ప్రజలను నమ్మించారు. కూకట్ పల్లి కి చెందిన లక్కీ సెక్యూర్టీస్ సంస్థ పేరుమీద ఉద్యోగాలు ఇస్తామంటూ పేద ప్రజలకు గాలం వేశారు. జీహెచ్ఎంసీ, ఎయిర్పోర్ట్ లో జాబులు ఇప్పిస్తానంటూ పేద అమాయక ప్రజల నుంచి రూ.2000 నుంచి 7000 లు వసూలు చేశారని బాధితులు తెలిపారు. ఉద్యోగంలో చేరకముందే డబ్బులు తీసుకున్న వారికి నకిలీ ఐడి కార్డులు, యూనిఫాంలో అందజేసిన్నట్లు బాధితులు తెలిపారు. బాధితుల నుంచి సుమారు రూ.4 లక్షలు పైచిలకు వాసులు చేసినట్లు బాధితులు పేర్కొన్నారు. లక్కీ సంస్థలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బందిని బాధితులు నిలదీయగా ముఖం చాటేస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్కీ సెక్యూరిటీ ఎండి మల్లేష్ సహకరించిన వరికుప్పల అలివేలుపై మీర్ పేట్ పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మమత, వి శ్రీశైలం, ఓ శివ, వి రాఘవేందర్, ఎం రజిని, జి జ్యోతి, జి రోజా, మహేష్ తదితరులు ఉన్నారు.

పచ్చటి వనంపై సర్కార్ మరణశాసనం

(మొదటిపేజీ తరువాయి)

నగరవాసులకు స్వచ్ఛమైన గాలి అందేలా కృషి చేశారు. హైదరాబాద్ మహానగర జీవవైవిధ్యానికి హరితహారమనే మణిహారాన్ని అలంకరించారు. కానీ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే నగర జీవవైవిధ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నారు. జంతు వృక్ష సంపదను పెను ప్రమాదంలో పడేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జీవ వైవిధ్యానికి తూట్లు పొడుస్తున్నది. వందలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న వృక్ష, జంతు సంపదను కూకటి వేళ్లతో పెకిలిస్తున్నరు. నగరం చుట్టూ విస్తరించి ఉన్న పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నరు. మహా నగరంలోని అటవీ భూములను కాంక్రీట్ జంగిల్‌గా మారుస్తున్నరు. అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి గ్రేటర్ చుట్టూ ఉన్న అటవీ భూములపై కన్నేసి ఒక్కొక్కటిగా రియల్ ఎస్టేట్ బడా వ్యాపారులకు అప్పగిస్తున్నారు. ఇప్పటికే రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీకి చెందిన అగ్రి ఫారెస్ట్‌ను హైకోర్టు నిర్మాణానికి అప్పగించారు. మూసీ నది జన్మస్థాన దామగుండం, అనంతగిరి భూములను వీఎల్ఎఫ్ రాడార్ కేంద్రానికి అప్పగించేశారు. ఇప్పుడు తాజాగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పగించేందుకు సిద్ధం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి నిర్ణయాల వల్ల గ్రేటర్ హైదరాబాద్ కాంక్రీట్ జంగిల్‌గా మారడం ఖాయమని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పదేండ్లలో 58 శాతం పెరిగిన జీవవైవిధ్యం..

భారతదేశంలో అత్యధికంగా జీవవైవిధ్యం కలిగిఉన్న ప్రధాన నగరాల్లో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. గడిచిన పదేండ్లలో గ్రేటర్ హైదరాబాద్‌లో జీవవైవిధ్యం గణనీయంగా మెరుగుపడింది. ఇది 2012 నుంచి 2022 వరకు నగర జీవవైవిధ్య సూచిక(సీబీఐ) 58 శాతం పెరుగుదలను చూపింది. భారతదేశంలో ఇంత మొత్తంలో జీవవైవిధ్యం పెరుగుదల కలిగిన ఏకైక నగరం హైదరాబాద్ మాత్రమే. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ లక్షలాది మొక్కలను నాటడంతో నగరానికి పచ్చని హారం అల్లుకుంది. కేసీఆర్ తలపెట్టిన హరితహారం ఫలితాలు నగరంలో మంచి ఫలాలను అందిస్తున్నాయి.

ట్రీ సిటీ ఆఫ్ వరల్డ్‌గా మార్చిన కేసీఆర్

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రేటర్ హైదరాబాద్‌ను కేసీఆర్ తన విజన్‌తో ట్రీ సిటీ ఆఫ్ వరల్డ్‌గా మార్చారు. గత ప్రభుత్వంలో వరుసగా 8 సార్లు హరితహారం ద్వారా ఏటా గ్రేటర్ హైదరాబాద్‌లో కోటి మొక్కలను నాటారు.దీని ఫలితంగా హైదరాబాద్ మహానగర పరిధిలో 147 శాతం అటవీ విస్తీర్ణం పెరిగింది. బీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు 33.15 చదరపు కిలోమీటర్లున్న అటవీ విస్తీర్ణం కేసీఆర్ పాలనలో 81.81 స్క్వేర్ కిలోమీటర్లకు పెరిగినట్లు ఎఫ్ఎస్ఐ(ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా) ప్రకటించింది. ఎఫ్ఎస్ఐతో పాటు అర్బోర్ డే ఫౌండేషన్ సంస్థ, ఎఫ్ఏఓ (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఆఫ్ యూఎన్) సంస్థలు 2020 సంవత్సరానికి హైదరాబాద్ నగరాన్ని ట్రీ సిటీ ఆఫ్ వరల్డ్‌గా గుర్తించింది. 63 దేశాలకు చెందిన 119 పట్టణాలు, నగరాలు ఈ పోటీలో పాల్గొనగా, హైదరాబాద్ నగరానికి ఈ ఘనత దక్కింది. పచ్చదనం, అటవీ విస్తీర్ణాన్ని పెంచి గత సర్కారు జీవవైవిధ్యాన్ని పెంపొందిస్తే అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లు, జంతువులను అంతమొందిస్తూ కాంక్రీట్ జంగిల్‌గా మారుస్తున్నదని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

1159 జాతుల మొక్కలు.. 493 జాతుల జంతువుల హననం

కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే జీవవైవిధ్యానికి మరణశాసనం లిఖిస్తున్నది. రాజేంద్రనగర్‌లోని 130 ఎకరాల్లో 50 ఏండ్లుగా విస్తరించి ఉన్న జీవవైవిధ్యాన్ని భూ స్థాపితం చేశారు. అక్కడ ఉన్న 80 రకాల వృక్షజాతులు, 206 రకాల మూలికలు, 56 జాతుల పొదలతో కూడిన 313 జాతులకు చెందిన 439 రకాల అరుదైన వృక్ష సంపందను నేలమట్టం చేసింది. 16 రకాల క్షీరదాలు, 139 రకాల పక్షిజాతులు, 151 జాతుల అకశేరుకాలతో సహా 348 రకాల జీవరాశులను నేలమట్టం చేసింది. తాజాగాఆవేదన వ్యక్తం అవుతున్నది. లక్షల కోట్ల విలువైన ఔషధ మొక్కలతో పాటు 258 రకాల పక్షిజాతులు, జింకలు, దుప్పిలు, అడవి పందులు, నెమళ్లు అంతరించిపోనున్నాయి. వీఎల్ఎఫ్ రాడార్ కేంద్రంతో వెలువడే రేడియేషన్‌తో వచ్చే అనారోగ్య సమస్యల దృష్ట్యా అమెరికా, యూకేలాంటి దేశాలు వీఎల్ఎఫ్ టెక్నాలజీని ఆ దేశాలు నిలిపివేశాయని, మరీ అలాంటి టెక్నాలజీని దామగుండంలో జనావాసాల్లో సమీపంలో ఏర్పాటు చేయడంపై పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రగతి నగర్‌లో రేవంత్ దిష్టిబొమ్మ దహనం

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రికి పాలన చేతకాక పోవడంతో ప్రభుత్వ భూములను విక్రయించాలని నిర్ణయించడం దురదృష్టకరమన్నారు. అందులో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలను స్వాధీనం చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలనుకోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులతో, విద్యా వ్యవస్థతో చేలగాటమాడుతున్నదని మండిపడ్డారు. విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాగించలేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తించాలన్నారు. సీఎం తన వైఖరి మార్చుకొని హెచ్‌సీయూ భూములను ఆక్రమించుకోవడం మానుకోవాలన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మానుకోకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం డౌన్ డౌన్... రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినదించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు సందీశ్వర్, బాచుపల్లి మండల కమిటీ సభ్యులు రాజేష్, వాసు, శివ, సిద్ధార్థ్, చందు ,అజయ్ పాల్గొన్నారు.

హెచ్‌యూసీలో మోహరించిన పోలీసులు

ఏండ్లుగా పాతుకుపోయి చేతివాటాలు

(మొదటిపేజీ తరువాయి)

బండ్లగూడ, ఐఎస్ సదన్, సెంట్రల్‌జోన్‌లో దోమలగూడ, సెక్రటేరియేట్, ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్లు కొత్తగా ఏర్పాటు చేశారు. ప్రతీ పోలీస్‌స్టేషన్‌కు ర్యాంకింగ్ ఇచ్చి ఆయా పీఎస్‌లకు ఎస్సైలను, సిబ్బందిని కేటాయించారు. కమిషనరేట్ పరిధిలోని స్టేషన్లలో కొత్త వాటిని మినహాయిస్తే మిగతా చోట్ల చాలా ఏళ్లుగా హోంగార్డులు, ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు అదే స్టేషన్లో కానీ, ఆ డివిజన్‌లో కానీ ఉంటున్నారు తప్ప వేరే చోటకు మారడం లేదు. కొంతమందైతే అయిదేళ్ల నుంచి ఎనిమిదేళ్లుగా అక్కడే పని చేస్తున్నారని, పెట్రోకార్, బ్లూకోల్ట్స్‌లో వీరంతా అత్యధికంగా విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు హోంగార్డులైతే మధ్యలో బదిలీ అయినా తమకు ఉన్నతాధికారులతో ఉన్న పరిచయాలతో, లోకల్ లాబీయింగ్‌లో మళ్లీ అక్కడకే వస్తున్నారని ఒక పోలీస్ అధికారి చెప్పారు. ఆయా స్టేషన్లలో హోంగార్డుల నుంచి ఎస్సైల వరకు పలువురిపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో కొందరు ఫిర్యాదు దారులు ఏకంగా ఉన్న తాధికారుల దృష్టికే వీరి అవినీతి బాగోతాన్ని తీసుకెళ్లినట్లుగా తెలిసింది. దీంతో వీరందరికీ సంబంధించిన లిస్ట్ తయారుచేయాల్సిందిగా ఎస్‌బీ విభాగానికి సీపీ చెప్పినట్లు తెలిసింది. ఈ లిస్ట్ కూడా తయారై సీపీ చేతికి చేరిందని సమాచారం.

బదిలీలకు కోడ్ అడ్డంకి..!

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో పలువురు అవినీతి అధికారులు, సిబ్బందికి సంబంధించిన లిస్ట్ సీపీ సీవీ ఆనంద్ చేతికి వచ్చిందని తెలిసింది. ఇందులో ప్రధానంగా ముగ్గురు ఏసీపీలు, పదకొండు మంది ఇన్‌స్పెక్టర్లు, మిగతా సిబ్బందిపై ఫిర్యాదులున్నాయి. వీటిపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన సీపీ చర్యలకు సిద్ధమైనట్లు తెలిసింది. ముఖ్యంగా ఏసీపీల విషయంలో సీపీ ఆగ్రహంగా ఉన్నారు. కింద స్థాయిలో ఉన్న సిబ్బందిలో కొందరిని తమ ఏజెంట్లుగా పెట్టుకుని వారి ద్వారా ఫిర్యాదుదారులు, నిందితుల వద్ద డబ్బుల దందా చేస్తున్న వారిపై అధికారుల చేతివాటానికి చెక్ పెట్టాలని సీపీ డిసైడయ్యారు. ఇందుకోసం బదిలీలకు రంగం సిద్ధం చేసినా ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వల్ల ప్రస్తుతానికి నిలిపేశారు. కోడ్ ముగిసిన తర్వాత చర్యలకు పూనుకోనున్నట్లు తెలిసింది. కోడ్ రావడానికి కొద్ది రోజుల ముందు కమిషనరేట్ పరిధిలో నలుగురు సీఐలపై బదిలీ వేటు వేశారు. ఒక్క బదిలీ మాత్రమే కాకుండా శాఖాపరమైన చర్యలకు కూడా వెనక్కు తగ్గేది లేదని, కొన్ని పోలీస్‌స్టేషన్లను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరముందని ఒక పోలీస్ ఉన్నతాధికారి అభిప్రాయపడ్డారు.

కాలం చెల్లిన వస్తువులకు బహిరంగ వేలం

రాచకొండ సీపీ, సుధీర్‌బాబు

సిటీబ్యూరో, ఏప్రిల్ 1(నమస్తే తెలంగాణ): కమిషనరేట్ పరిధిలోని కాలం చెల్లిన, పనికిరాని వస్తువులను సేకరించి వాటిని ఈ నెల 4వ తేదీన బహిరంగ వేలం వేస్తున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్‌లోని ఫర్నిచర్ వస్తువులైన టేబుల్స్, కూర్చీలు ఎలక్ట్రానిక్ వస్తువులు యూపీఎస్ బ్యాటరీలు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్, ప్రింటర్లు, ట్రాఫిక్‌కు సంబంధించిన కోన్‌లు, బారికేడ్‌లు, రిప్లెక్టివ్‌జాకెట్లు, బొల్లార్డ్‌లు, ఐటీ, కమ్యూనికేషన్లకు సంబంధించిన పరికాలను 4వ తేదీ ఉదయం 10.30 గంటలకు అంబర్‌పేట్‌లోని సీఏఆర్ పరేడ్ గ్రౌండ్, హెడ్ క్వార్టర్స్‌లో వేలం వేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలుదారులు, బిడ్డర్లు సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ అనుమతి తీసుకొని ముందస్తు పరిశీలనకు కూడా అనుమతిస్తామన్నారు. ఆసక్తి కల్గిన వారు ఈ నెల 4వ తేదీ జరిగే బహిరంగ వేలంలో పాల్గొనాలని సూచించారు.

డెలివరీ పని ముగించుకుని..

శామీర్‌పేట, ఏప్రిల్ 1: కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన జీనోమ్‌వాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబీకుల కథనం ప్రకారం.. ములుగు మండలం మామిడ్యాల గ్రామానికి చెందిన పొట్ట ప్రవీణ్(23). డెలివరీ పని ముగించుకుని సోమవారం రాత్రి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో రాజీవ్ రహదారిపై తుర్కపల్లి మహేశ్‌ఫైర్ వర్క్స్ సమీపంలో తన సెల్ ఫోన్ రోడ్డుపై పడింది. దీంతో వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి ఫోన్ తీసుకోవడానికి వెళ్తుండగా తుర్కపల్లి నుంచి కరీంనగర్ వెళ్తున్న కారు ప్రవీణ్‌ను ఢీకొట్టడంతో తీవ్రగాయాపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

తెలంగాణ జైళ్ల శాఖకు స్కాచ్ అవార్డు

సైదాబాద్, ఏప్రిల్ 1: తెలంగాణ జైళ్ల శాఖకు ప్రతిష్టాత్మక స్కాచ్ అవార్డు కేంద్ర ప్రభుత్వం అందజేసింది. న్యూఢిల్లీలో జరిగిన 100వ స్కాచ్ సమ్మిట్‌లో తెలంగాణ జైళ్ల శాఖ డిజీ డాక్టర్ సౌమ్య మిశ్రా అవార్డును అందుకున్నారని జైళ్ల శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మిట్‌ను స్కాచ్ గ్రూప్ చైర్మన్ సమీర్ కొచ్చర్ ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 250 ప్రభుత్వ పథకాల్లో పోటీ పడుతూ తెలంగాణ జైళ్ల శాఖ సమాజంలో ఖైదీల పునరావాసం మరియు సమీకరణం అనే ప్రాజెక్ట్‌కు గాను ప్రతిష్టాత్మక 100వ స్కాచ్ అవార్డును అందుకుందన్నారు.

భూముల అమ్మకం దుర్మార్గం

మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ ఎస్ అధ్యక్షుడు నాగరాజు

బండ్లగూడ, ఏప్రిల్ 1: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల అమ్మకంపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూముల అమ్మకం కోసం విద్యార్థులపై కొరడా జులుపించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదన్నారు. నాడు రాష్ట్ర అభివృద్ధి కోసం బీఆర్ ఎస్ ప్రభుత్వం కోకాపేట్ లోని కమర్షియల్ భూములను అన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసింది. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాడు టిఆర్ఎస్ ప్రభుత్వం పై అనేక విమర్శలు చేశారని నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్టాక్ ట్రేడింగ్‌లో పెట్టుబడుల పేరుతో మోసం

నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 1(నమస్తే తెలంగాణ): ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే అధికలాభాలు ఎలా వస్తాయో సలహాలు చెప్పి లాభాల ఆశచూపి పెట్టుబడులు పెట్టించి లక్షల రూపాయలు కొట్టేసిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయిడాకు చెందిన శివశంకర్ అనే డేటాఎంట్రీ ఆపరేటర్‌ను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఒక ప్రైవేటు ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబర్ పోలీసులు కేసు నమోదుచేసుకుని నిందితుడిని పట్టుకున్నారు. బాధితుడికి ఒక నెంబర్ నుంచి వాట్సప్ మెసేజ్ వచ్చిందని, అందులో ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెట్టి లాభాలు అర్జించడానికి కావలసిన సలహాలు చెబుతామని, ఇందుకోసం తాము పంపిన లింక్ క్లిక్ చేసి వాట్సప్ గ్రూపులో జాయిన్ అయి పెట్టుబడులు పెట్టాలని సైబర్ నేరగాళ్లు సూచించారు. ఇన్‌స్టిట్యూషనల్ స్టాక్స్, ఓటీసీ స్టాక్స్, శామ్‌కో గ్రూప్ స్టాక్స్‌లో పెట్టుబడులుపెడితే తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వచ్చేలా చేస్తామని నమ్మించారు. దీంతో బాధితుడు వారి మాటలు నమ్మి ఆ గ్రూపులో చేరి పెట్టుబడుల రూపంలో రూ.14,63,046లు తన అకౌంట్‌నుంచి వివిధ అకౌంట్లకు పంపాడు. ఆ తర్వాత లాభాలు చూపించడంతో విత్‌డ్రా చేసుకోవడానికి ప్రయత్నిస్తే అవి కావాలంటే మరిన్ని డబ్బులు పెట్టుబడి పెట్టాలంటూ చెప్పారని, ఆ తర్వాత వారిని సంప్రదించాలని ప్రయత్నిస్తే స్పందించలేదని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు విచారణ చేపట్టి నిందితుడిని పట్టుకుని అతని వద్ద రెండు సెల్‌ఫోన్లు, నాలుగు చెక్‌బుక్స్, 2 డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు దేశవ్యాప్తంగా రెండు నేరాల్లో నిందితుడుగా ఉన్నాడని, అందులో ఒకటి తెలంగాణలో ఉందని వారు తెలిపారు.

వెనకనుంచి బైక్‌ను ఢీకొట్టిన కారు..

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడిని కారు ఢీ కొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బీహార్ కు చెందిన తపన్ కుమార్ బెహ్రా(25) గత కొన్ని నెలల కిందట నగరానికి వలస వచ్చి బాలానగర్ లో ఉంటూ సీఎంసీ కంపెనీలో ఆపరేటర్ గా పని చేస్తూ జీవనం పొందుతున్నాడు. మంగళవారం తన ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా సుచిత్రలోని మహీంద్రా షోరూం సమీపంలో వెనకాల నుంచి గుర్తు తెలియని కారు ఢీకొట్టి పరారయ్యాడు. దీంతో తపన్ కుమార్ రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-330722

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-329239

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916, స్పాట్ క్యాష్.
NT-330718

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లి